# సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రైవేటు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలని కల్పించింది
- తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నారు ప్రైవేటు రంగంలో పెట్టుబడులని ఆకర్షిరచాలి
- త్రిబుల్ ఐటీ యానం ఒక కోటి 50 లక్షలు వస్తుంది అంటే వాళ్లకు మంచి ప్యాకేజీలు ఉన్నట్టే
- రాష్ట్రంలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీకి శ్రీకారం చుట్టపోతున్నాం
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

12 లో




DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, జనవరి 10, 2026




# 2031కే మణుగూరు బొగ్గు శకం ముగింపు?

16 లో

- ఓసి-2 నిల్వలు ఖాళీ భవిష్యత్తుపై నీలినీడలు..
- ఓసి-4 వెనుకడుగు విస్తరణకు అడ్డంకులు..
- మల్లెపల్లి ఓసికి ఎన్జీటీ బ్రేక్ గనుల విస్తరణకు గండం..
- పరిహార వివాదాలతో మైనింగ్ కుదేలు..
- అనుభవం లేని పాలన సింగరేణికి ప్రమాద ఘంటికలు..
- కోర్టుల చుట్టూ తిరుగుతున్న రైతులు..
- మణుగూరు మనుగడ కోసం అనుభవజ్ఞుల అవసరం..
- బొగ్గు లేకుంటే భవిష్యత్తు మరో ఇల్లందు ?

మణుగూరు ప్రాంతం ఒకప్పుడు సిరుల తల్లి సింగరేణి బొగ్గు సంపదతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అపారమైన ఆదాయాన్ని అందించిన కీలక మైనింగ్ కేంద్రంగా నిలిచింది. 1974-75 లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో మణుగూరులో అండర్ గ్రౌండ్ గనులు ప్రారంభమై వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించాయి. అయితే ప్రస్తుతం మణుగూరులో బొగ్గు ఉత్పత్తిపై నీలి నీడలు కమ్ముకున్నాయనే ప్రచారం జరుగుతుంది. కొత్త ఉపరితల గనులకు అనుమతులు రాకపోవడం ప్రధాన ఆటంకంగా మారిందని, ఏజెన్సీ ప్రాంతం కావడంతో అటవీశాఖ అడ్డంకులు, ఉత్పత్తి విస్తరణను అడ్డుకుంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో అవకతవకలు, భూములు ఇవ్వడానికి రైతులు వెనకడుగు వేయడం, ఎక్కువ ప్యాకేజీతో పాటు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్లు పెరగడం వల్ల సమస్య మరింత సంక్లిష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు, ప్రభుత్వం కూడా వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్వహణ లోపాలు ఉత్పత్తిని మరింత తగ్గిస్తున్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మణుగూరు మైనింగ్ భవిష్యత్‌ను కాపాడేందుకు తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని కొత్త గనుల అనుమతులు, భూ సేకరణ, పరిహార ప్యాకేజీలపై సమగ్ర విధానం ప్రకటించాలని కార్మిక సంఘాలు నుండి డిమాండ్ పెరుగుతుంది.

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిడి9 వార్త

# ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న మేడారం ఖ్యాతి

- పది నుంచి ఇరవై నిమిషాల్లోనే సమ్మక్క-సారలమ్మ దర్శనం
- రూ.3 కోట్లతో ఆధునిక క్యూలైన్ల నిర్మాణం
- మొత్తం ఐదు వరుసలు..మధ్య వరుస పోలీస్, వాలంటీర్ల సేవల కోసం
- టిటిడి తరహాలో షెడ్లు.. ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం
- రూ.251 కోట్లతో మేడారం మహా జాతర అభివృద్ధి పనులు
- ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన
- సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

14 లో

ఏటూరునాగారం,జనవరి 9 ,(డీడీ9 వార్త )

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం మహా జాతరకు ఈసారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వన దేవతలు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు తరలివస్తుండటంతో, వారి సంఖ్యకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో ఆలయ పరిసరాలను అభివృద్ధి చేస్తున్నారు.





# కాంగ్రెస్ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు

- మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది
- మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

15 లో

# లక్కీ లాటరీపై హైకోర్ట్ సీరియస్

- కోర్టు మెట్లు ఎక్కిన లాటరీ పంచాయతీ
- చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ శాఖకు ఆదేశాలు

2 లో



# లక్కీ లాటరీపై హైకోర్ట్ సీరియస్



- కోర్టు మెట్లు ఎక్కిన లాటరీ పంచాయతీ
- చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ శాఖకు ఆదేశాలు


**భూపాలపల్లి జనవరి 9 ( డిడి 9 వార్త)** జిల్లాలోని కాళేశ్వరం కేంద్రంగా సాగుతున్న అనుమతులు లేని లక్కీ లాటరీ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ వ్యవహారంపై ఇనుముల సత్యనారాయణ అనే న్యాయవాది ఈ నెల 8 గురువారం నాడు హైకోర్టు లో కేసు దాఖలు చేయగా కోర్టు శుక్రవారం నాడు విచారణకు స్వీకరించినట్లు సతీష్ ఒక ప్రకటనలో తెలిపాడు. విచారణ జరిపిన న్యాయమూర్తి చర్యలు తీసు కోవాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపాడు. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల్లో విస్తరించి ఉన్న మంథని నియోజకవర్గం పరిధిలో గత కొద్ది రోజులుగా రియల్ ఎస్టేట్ పేరిట భవనాలు, ప్లాట్లను లక్కీ లాటరీ 'డ్రా'ల పేరిట పెద్ద ఎత్తున కూపన్లు విక్రయిస్తూ, ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రజలను మోసం చేస్తున్న విషయంలో రాష్ట్ర స్థాయి వివిధ శాఖల అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన ప్పటికీ స్పందన లేని కారణంగా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు,దీంతో విచారణ జరిపిన హైకోర్టు లక్కీ లాటరీ డ్రా నిర్వాహకులపై చర్యలు తీసు కోవాలని పోలీస్ శాఖను ఆదేశిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపాడు.మహాదేవ పూర్ సర్కిల్ పోలీస్ పరిధిలో గల కాళేశ్వరంలో భవనం అమ్మకం కోసం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా లక్కీ లాటరీలు, లక్కీ డ్రా ల పేరిట కూపన్ల అమ్మకాల పేరిట ప్రజలను మోసం చేస్తూ,ప్రైజ్ చిట్స్, మనీ సర్కు లేషన్ స్కీమ్స్ ( నిషేధ ) యాక్ట్ నిబంధనలు ఉల్లంఘిస్తూ లక్కీ లాటరీ, మనీసర్క్యు లేషన్ స్కీమ్ నిర్వహిస్తున్నారని, అట్టి డ్రా 2026 జనవరి 15సంక్రాంతి పండుగ రోజున జరుగుతుందని ప్రచారాలు చేస్తున్న విషయంలో త్వరిత గతిన విచారణ జరిపి భాద్యులపై, ఇతర ఏజెంట్ల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డిజిపీ కి, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లకు, రామగుండం కమిషనర్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ తో పాటు ఇతర పోలీస్ అధికారులకు డిసెంబర్ 24, డిసెంబర్ 30న ఫిర్యాదు చేసినట్టు ఆయన ఆ ప్రకటనలో తెలిపాడు. ఈ మేరకు గతంలో ఇట్టి డ్రా లపై వచ్చిన మీడియా కథనాల మేరకు కాళేశ్వరం పోలీసులు డ్రా నిర్వాహకులైన, కాళేశ్వరం గ్రామానికి చెందిన ఎస్. ఎస్. ఆర్.కన్వెన్షన్ హాల్ లాడ్జ్ యజమాని సంతోషం శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరొక వ్యక్తిపై నవంబర్ 25న ఎఫ్. ఐ. ఆర్. నెంబర్ 119/2025 నమోదు చేసి, లాటరీ బుక్కులను సీజ్ చేసినట్టు కాళేశ్వరంపోలీసులు,హైకోర్టుకు తెలిపినట్టు,కేసు నమోదు అయిన ఆగని లక్కీ లాటరీ డ్రా ల కూపన్ల అమ్మకాలు వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాల్లో డ్రా నిర్వాహకులు, ఏజెంట్లు కలిసి కూపన్లు విక్రయిస్తూ ఏది ఏమైనా లక్కీ లాటరీ నిర్వహణ జరుగుతుందని, ముందే ప్రకటించినట్లు సంక్రాంతి పండుగ రోజున అవసరం అయితే కాళేశ్వరం పక్కన ఉన్న మహారాష్ట్ర సరిహద్దుల్లో డ్రా తీస్తామని ప్రకటించి అందుకు అవసరం అయిన ఏర్పాటు చేసుకొంటున్న పరిస్థితుల్లో అన్ని ఆధారాలతో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందిని,ఈ మేరకు ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు పిటిషనర్ తరఫు, పోలీసుల తరఫు ప్రభుత్వ హోం శాఖ న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం లక్కీ లాటరీ డ్రా లపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ కు ఆదేశాలు ఇచ్చినట్టు ఆయన తెలిపాడు.

# కన్న కూతుర్ల కోరికే కడతేర్చింది

- ప్రభాస్ సినిమా కోసం వెళ్తూ అనంతలోకాలకి
- రొయ్యూరు రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు
- వినోద్ మృతితో శోకసంద్రంలో వాజేడు



**వాజేడు, జనవరి 9 (డీడీ9 వార్త):** ఆనందంగా నాన్నతో కలిసి తమ అభిమాన హీరో ప్రభాస్ నటించిన సినిమా మొదటి రోజే చూడాలన్న చిన్న కోరిక... ఆ ఇంటిని శాశ్వత విషాదంలో ముంచేసింది. ఒక్క నిమిషంలోనే వారి జీవితం తల కిందులైంది. సినిమా కథలా అనిపించిన ఈ సంఘటన... నిజ జీవితంలో ఒక కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన కాకర్లపూడి వీరభద్ర రాజు అలియాస్ వినోద్ బాబు (52), తన ఇద్దరు కూతుర్లకు ఒక మధుర జ్ఞాపకం ఇవ్వాలనే కుటుంబంతో కలిసి ప్రభాస్ నటించిన ‘రాజసాబ్’ సినిమా విడుదల సందర్భంగా, మొదటి రోజే సినిమా చూడాలన్న కూతుర్ల కోరికను కాదనలేక కారులో బయలుదేరారు. వాజేడు నుంచి ఏటూరు నాగారం వైపు వెళ్తుండగా, రొయ్యూరు పెట్రోల్ బంకు సమీపంలో ఎదురుగా వచ్చిన కంటైనర్ వాహనం కారును భీకరంగా ఢీకొంది. ఒక్కసారిగా మోగిన ఆ శబ్దం... ఒక కుటుంబ ఆనందాన్ని చిదిమేసింది. ఢీ ప్రభావంతో కారు సుమారు 100 మీటర్ల దూరం వరకు దూసుకెళ్లింది. డ్రైవింగ్ సీట్లో ఉన్న వినోద్ బాబు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.ఏమీ జరుగుతుందో అని తేరుకునే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది ఒక కుటుంబం ఇంటి పెద్దని కోల్పోయింది మండలం ఒక మంచి మనసున్న వ్యక్తిని కోల్పోయింది ఈ ప్రమాదంలో సోదరుడు



మనోజ్ కు ఒక చేయి, ఒక కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్ద కూతురు మాధురికి కాలు విరగగా, చిన్న కూతురు మేఘనకు మూడు ఎముకలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. స్నేహితుడు వాసు బాబుకూ కాలు విరిగి పరిస్థితి విషమంగా మారింది. 108 అంబులెన్స్ సిబ్బంది గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించారు. కానీ... కూతుర్ల చేతిలో చేయి వేసుకుని సినిమా హాల్ కి తీసుకెళ్లాలని కలగన్న ఆ తండ్రి మాత్రం... ఇక తిరిగి రాలేదు. వినోద్ బాబు ఎవరితోనూ వివాదాలకు వెళ్లని వ్యక్తి. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, మంచి రైతుగా మండలంలోనే కాక జిల్లా స్థాయిలోనూ మంచి పేరు ఉన్న వ్యక్తి వినోద్ మరణం తో మండలం లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.





# కౌలు రైతు రేణుకకు ఆర్డీఎస్ఎస్ చేయూత

- రూ. 50 వేలు అందించిన ప్రతినిధులు సమ్మయ్య, సంజీవ్
- హాజరైన రాజకీయ ప్రముఖులు బొమ్మ కంటి రమేష్, కొండ తిరుపతి, కాసాని శ్రీహరి, ఎంబటి సదయ్య



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి, మండలం బావుసింగ్ పల్లె కు చెందిన ల్యాదల్ల, నరేష్, తండ్రి, స్వామి, 35, అనే కౌలు రైతు, వ్యవసాయ అప్పుల బాధతో, 11072025 నాడు, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇట్టి కుటుంబాన్ని, రైతు స్వరాజ్య వేదిక, పరామర్శ చేయడం జరిగింది.

అతనికి ఇద్దరు కుమారులు, నితిన్ 7,1,వతరగతి, అభిరామ్, 5,నర్సరీ, చదువుతున్నారు. భార్య పేరు రేణుక, ఇతడు గత 7,సంవత్సరాల నుండి, 6,ఎకరాల, వరి పొలం కౌలుకు తీసికొని, సాగు చేస్తున్నక్రమంలో, పెట్టుబడి కోసం, 10, లక్షల అప్పు తేవడం జరిగింది. నాలుగు సంవత్సరములనుండి వరి పంటకు దోమ, ఎండు తెగులు సోకడంతో, సరియైన దిగుబడి రాకపోవడం మూలంగా తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక, మనస్తాపం చెందిన నరేష్, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు రేణుక తెలపడం జరిగింది, ఆమె ప్రస్తుతం, ములుగు జిల్లా, వెంకటాపురం,మండలంలోని లక్ష్మి దేవి పేటలో నివసించడం జరుగుతుంది. కాబట్టి, అట్టి రైతు ఆత్మహత్య కుటుంబ పరిస్తితులను, రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ, ఆర్ డి ఎస్ ఎస్ సంస్థకు తెలియజేయగా, వారి కుటుంబానికి, 50,వేల, ఆర్థిక సహాయం చేసి, అట్టి డబ్బులతో లక్ష్మిదేవి పేటలో, కిరాణా షాపు పెట్టించడం జరిగింది. ఈ సంధ ర్భంగా రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధి కర్నాటకపు సమ్మయ్య భూపాలపల్లి జిల్లా వాలంటీర్,చల్లగురుగుల సంజీవ్ మాట్లాడుతూ,రైతు ఆత్మహత్య కుటుంబాలకు,194,జి,ఒ,ను,అమలు చేస్తూ 6,లక్షల,ఎక్స్ గ్రేషియా చెల్లించి రైతు ఆత్మహత్య కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు, కొండల్ రెడ్డి, ముక్క, ఐలన్న గార్లు, సమన్వయం చేయగా, ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచి, బొమ్మకంటి, వంశావతి, రమేష్, ఉప సర్పంచి, కొండా తిరుపతి, అల్లం ఓదేలు, వార్డు మెంబర్లు. పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

- ఇంటెలిజెంట్ ఎస్పీ దండు రమేష్ ఔదార్యం



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి (1987 SSC బ్యాచ్) కు చెందిన దండుగుడు రమేష్ ఇంటలిజెన్స్ ఎస్పీ తాను చదివిన ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతను అందించుటకు 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పాఠశాలకు పంపించడం జరిగింది. జూమ్ మీటింగ్ ద్వారా అట్టి మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశం లో వెంకటాపూర్ మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. జూమ్ సమావేశంలో పాల్గొన్న ఎస్పీ రమేష్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని ఇష్టపడి,కష్టపడి చదువుకొని చదువులో బాగా రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పలుపంచుకొన్న మరొక ఎస్. పి.శ్యాంబాబు గారు మాట్లాడుతూ విద్యార్థులు తమలోని చిన్న చిన్న లోపాలను సవరించుకొని చదువులో బాగా రాణించాలని సమయము చాలా విలువైనది దానిని చక్కగా సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత స్థాయిలో ఉండేలా కృషి చేయాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని సమావేశం లో విద్యార్థులను కోరారు. ఈ స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఫరినా బేగం, హెచ్ఎం చెన్నకేశవరావు బాబురావు, ఫిరోజ్, కిరణ్, అంబేద్కర్, మహేష్, కిషోర్ బాబు, వేణు, రాజయ్య, జ్యోత్స్న, స్వప్న, స్రవంతి, సుమలత నవీన్



ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిఘా నీడలోకి మేడారం జాతర

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, ఎలాంటి అనూహ్య సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీసీటీవీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. జాతర సమయంలో భారీగా రద్దీ దృశ్య ప్రధాన ప్రాంతాలైన జంపన్న వాగు గద్దెలు, హరితా వై జంక్షన్, ముఖ్య ట్రాఫిక్ మార్గాలు కూడళ్ళు, రద్దీ ప్రాంతాలు తదితర కోర్ పాయింట్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి దృశ్య ఈ సారి మునుపటి కన్నా ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రతను బలోపేతం చేసే దిశగా జాతర మొత్తాన్ని సీసీటీవీ నిఘాలో ఉండే విధంగా సీసీటీవీ లు అమర్చడం జరుగుతుంది.





# పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
పి ఆర్ టి యు టి ఎస్ వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షులు అడిచర్ల రాజయ్య ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ వెంకటాపూర్ పాఠశాల నందు పి ఆర్ టి యు టి ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి తాళ్లపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని మరియు పేద, బడుగు,బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అదేవిధంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలన్నారు. అందులో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్, స్థానిక పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు టి రాధిక మేడం, సోదర సంఘ బాధ్యులు జనగాం బాబురావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందూరు సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బొమ్మల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూత్రాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిషోర్ బాబు, మండల అసోసియేట్ అధ్యక్షులు వంచ జితేందర్ రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు దేవభక్తుని పూర్ణిమ, సీనియర్ సంఘ సభ్యులు సిహెచ్ అంబేద్కర్, బోళ్ల సుధాకర్,జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపూర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎండి ఫరీనా బేగం మరియు ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో బయ్యారం జనవరి 9:**
బయ్యారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర,బాలికల పాఠశాలలల్లో అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ బయ్యారం ఎంపీడీవో దీపిక, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పండిత ఉపాధ్యాయులకు ఎలాంటి కష్టంలోనైనా వెన్నుదన్నుగా ఉండేది ఏకైక సంఘం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అని గుర్తు చేశారు. ప్రభుత్వం డిఏ లను మంజూరు చేయాలని,పిఆర్సి అమలుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎం లక్ష్మణరావు,రవీందర్ హాథీరామ్ వనజ,గాయత్రి, సునీత,అరుణ,సుజాత వివిధ సంఘాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రామప్పను సందర్శించిన మంత్రి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాగూర్ ఆయన వెంట విద్యాశాఖ అధికారులు అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు తాసిల్దార్ గిరిబాబు ఎస్సై చల్ల రాజు తదితరులు ఉన్నారు.

## 12 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ



**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 09:**

12న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా ఉంటుందని ఉపాధి కల్పన అధికారి టి రజిత ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో,శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ గా మహబూబాబాద్, కేసముద్రం, గూడూరు, మరిపెడ, సీరోల్, కురవి, గార్ల, బయ్యారం , చిన్న గూడూర్ ప్రదేశాలలో పనిచేయుటకు ఏదైనా డిగ్రీ అర్హత ఉండి 2030 సం.రాలు కల్గిన పురుష అభ్యర్డులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హత,ఆసక్తి కల్గిన పురుష అభ్యర్డులు 12 న ఉ.10.30 గం.ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం( నూతన కలెక్టరేట్) కురవి రోడ్ ,జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని రజిత కోరారు.మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించి వివరాలు పొందవచ్చనని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు.. సొంతింటి కల సాకారం

**మంథని, జనవరి 09 (డిడి 9 వార్త):**

సబ్బితం గ్రామంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ నూనె సరోజన రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివిధ దశల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, లబ్ధిదారులు వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రెండో విడతలో భాగంగా గ్రామంలోని మరింత మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఫీల్డ్ అసిస్టెంట్, వీవోఏ, అంగన్వాడీ టీచర్, స్కూల్ టీచర్లు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**డిడి9వార్త / రామగుండం జనవరి 10:**

స్థానిక గాంధీనగర్ గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు మరియు పోషక మహిళామణులకు రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది. బాలురకు పతంగుల పోటీలు నిర్వహించడం జరిగింది. నేటి సంబరాల్లో హరిదాసు వేషధారణలో విద్యార్థులను పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు వివిధ వేషధారణలో వచ్చారు. ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రకృతిలో మమేకమైన పండుగ అని, ముఖ్యంగా రైతులు తాము పండించిన పంట చేతికి వచ్చేది ఈ మాసంలోనే, వారు పంటలను చూసి మురిసి, ఆనందంలో పంట ఇచ్చిన నేలతల్లికి, ప్రకృతికి సూర్య భగవాన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తారు. పండుగ అంటేనే బంధాలను బంధుత్వాలతో పెనువేసుకునే గొప్ప పండుగ అని అన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశంతో మకర సంక్రాంతి అని ,దక్షిణాయం నుంచి ఉత్తరానంలోకి ప్రవేశించే సమయాన్ని పుణ్య సమయమును భావిస్తారు. కాబట్టి భోగి,సంక్రాంతి కనుమ మూడు రోజులు చాలా విశిష్టమైనవి. ఈ రోజుల్లో దానధర్మాలు చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని ముఖ్యంగా కనుమ రోజు పాడిపంటలు పండించడానికి ఉపయోగపడే పశువులకు స్నానం చేయించి పూలదండలతో సత్కరించి పశువులలో దైవత్యాన్ని చూడడం గొప్పదని విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పోషకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన అంబేద్కర్ కప్ (సీజన్ 4) క్రికెట్ పోటీలు..

- **క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత,క్రమశిక్షణ అలవడతాయి అని ఉద్ఘాటన..**
- **కొబ్బరికాయ కొట్టి టోర్నమెంట్ ను లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.**






**మణుగూరు. జనవరి 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న అంబేద్కర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్ 4. 2026 కార్యక్రమం శుక్రవారం నాడు అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి,కొబ్బరి కాయ కొట్టి టోర్నమెంట్ ను లాంఛనంగా ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు ఆడడం వలన శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు,మానసిక ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ,సహనం, ఐక్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదపడతాయని వివరించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ మ్యాచులు గెలుపోటములకే పరిమితం కాకుండా,స్నేహభావంతో,సరదాగా క్రీడాస్ఫూర్తితో జరగాలని ఆకాంక్షిస్తూ..క్రీడాకారులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు.అనంతరం యువ క్రీడాకారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడి వారిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. సునీల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి. బాబు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్.డి. రహీమ్ పాషా,బొగ్గుముటా అధ్యక్షుడు రాంబాబు, టిప్పర్ యూనియన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి,సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల.సురేష్,అశ్వాపురం యూత్ కాంగ్రెస్ సభ్యులు గొల్లపల్లి. నరేష్ మరియు మండల ముఖ్య నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# గురుకులం ప్రవేశాలకు దరఖాస్తులు

- **5 నుంచి 9 తరగతి వరకు ఆహ్వానం**
- **జనవరి 21 వరకు దరఖాస్తుకు గడువు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99వార్త(డిసెంబర్09)...**

ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 2026 27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది.ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటీవల ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేశారు. 5 నుంచి 9వ తరగతిలో చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ గురుకుల విద్యాలయాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన సీటు కేటాయించనున్నారు.

రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట, అదే విధంగా ఇందిరా నగర్ గురుకులాల్లో అడ్మిషన్ పొందేందుకు అర్హత పరీక్ష నిర్వహించి ప్రవేశాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అవసరమైన సర్టిఫికెట్లు..**

ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, కులం, ఆదాయం జిరాక్స్, పాస్పోటోతో సమీప మీసేవా కేంద్రంలో సంప్రదించాలి. గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు ఉన్న వారు అర్హులు. గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన ఉంటుంది. గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అన్ని పత్రాలతో మీసేవ కేంద్రాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.




**మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి, ఇందిరానగర్ , కేశంపేట**

ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుంది. దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డబ్ల్యాడబ్ల్యూడబ్ల్యూ. టీజీసెట్. సీజీజీ. జీఓవీ. ఇన్ అనే వెబ్సైట్ లేదా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. కేశంపేట అదేవిధంగా ఇందిరానగర్ మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి వెల్లడించారు.





# వైరాలోనే ఆర్టీవో కార్యాలయాన్ని కొనసాగించాలి

- **ఆర్టీవో కార్యాలయం వద్ద సిపిఐ (ఎం) నిరసన**
- **బోనకల్‌కు మార్చితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
- **సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరిక**
- **అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి దినేష్ కు వినతి**

వైరా, జనవరి 9,డిడి9వార్త : వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు విశేషంగా సేవలు అందిస్తున్న వైరా ఆర్టీవో కార్యాలయాన్ని వైరా నియోజకవర్గ కేంద్రంలోనే కొనసాగించాలని సిపిఐ(ఎం)వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా ఆర్టీవో బోనకల్ కు మార్చితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఆర్టీవో కార్యాలయాన్ని బోనకల్ కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్టీవో కార్యాలయం వద్ద సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.దినేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా వైరా కేంద్రంగా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తున్న రవాణా శాఖ కార్యాలయాన్ని వైరా నుంచి మధిర నియోజకవర్గం బోనకల్‌కు మార్చాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరాలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా కార్యాలయాన్ని బోనకల్ కు తరలించడాన్ని సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల వైరా, కొణిజర్ల, తల్లాడ, ఎన్కూరు మండలాల ప్రజలకు రవాణా సేవలు అందనంత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఎంవిఐ వరప్రసాద్, తహసిల్దార్ రమాదేవి, యుడిసి ఉపేందర్ పరిశీలించారని తెలిపారు. బోనకల్ కు కొత్త ఆర్టీవో కార్యాలయం మంజూరు చేయాలని సూచించారు. వైరాలో ఉన్న రవాణా శాఖ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని కోరారు. బోనకల్ కు మార్చడం వల్ల వేలాది మంది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేదంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, నాయకులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, మందడపు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి రామారావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, పానుగంటి రాంబాబు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి సుజాత, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

"స్థానిక వెంకటాపూర్ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ .రాధిక ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని,విద్యార్థులు డీ.ఈ.ఓ గా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా వర్షిణి ,ఉపాధ్యాయులుగా జయశ్రీ,అంజలి, హేమశ్రీ,అవంతిక, హరిక,రోహిణి, శ్రుతి,స్వాతి, అలేఖ్య, రంజిత్,గీతాంజలి, సాయిశ్రీ, పూజిత,అక్షయ,తేజశ్రీ, ప్రత్యూష రాకేష్, ఎల్లస్వామి,మారుతి మరియు పిడి గా ప్రణయ్



మరియు అటెండర్ గా శివసాయి వివిధ పాత్రలు చాలా అద్భుతంగా పోషించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం సదర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,సహకారం,సమన్వయం,బాధ్యతాయుతమైన ప్రవర్తన,త్యాగం, సమయపాలన మరియు క్రమశిక్షణ వంటి ప్రజాస్వామ్య విలువలు అలవాడుతాయని హెడ్ మాస్టర్ రాధిక వివరించారు.స్వయం పరిపాలన దినోత్సవం తో భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి పునాది అని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఫరీనా బేగం గారు సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు బాబూరావు మాట్లాడుతూ చిన్నారులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అలంకరించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆశించారు.పాఠశాల ఉపాధ్యాయులు బాబూరావు, ఫిరోజ్,కిరణ్ కుమార్,మహేష్, అంబేడ్కర్,కిషోర్, జ్యోస్న, నవీన్ మరియు పి. డి వేణు గార్లు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# మరిపెడ బంగ్లాలో అగ్నిప్రమాదం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (మరిపెడ బంగ్లా) జనవరి 9:**

మరిపెడ మున్సిపాలిటీలో ఉన్న హనీ బార్ అండ్ రెస్టారెంట్ లో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయ్. ఈ షార్ట్ సర్క్యూట్ లో షాప్ కౌంటర్ మరియు ముందు భాగం పూర్తిగా దగ్ధం అయింది.షాప్ ముందు భాగం లో ఉన్న కౌంటర్, మద్యం బాటిల్స్ మరియు టేబుల్స్ ప్లాస్టిక్ చైర్లు పూర్తిగా దగ్ధమైపోయాయి. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు చూసి ఫైర్ సిబ్బందికి సమాచారం





అందించగా వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం లేదు కానీ





దాదాపు 40 లక్షల ఆస్తి నష్టం జరిగింది అని యజమాని దుబ్బాక నరేష్ రెడ్డి తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 12న రామప్ప నుండి లెక్కింపు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప )దేవస్థానం యొక్క హుండీ లను తేదీ. 12:01:2026సోమవారం రోజున ఉదయం 11:00 లకు సదరు దేవస్థానం నందు విప్పి లెక్కించుటకు నిర్ణయించనైనదనీ నిర్వహణ అధికారి బిల్లా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



# నాణ్యత ప్రమాణాలతో బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- **1కోటి రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన.**
- **రైతులు సహకరించి అభివృద్ధికి తోడ్పడాలి.**
- **హన్మంతునిపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు బిటి రోడ్డుకు పడుతున్న అడుగులు.**

**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 10:**

పెద్దపల్లి మండలం,హన్మంతుని పేట గ్రామంలో సమ్మక్కసరళమ్మ జాతర కోసం 1 కోటి రూపాయలతో నూతన బిటీ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు.తదుపరి హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు శ్రీనివాస్, సంపత్ రావు, కుమార్ గౌడ్,రాజయ్య, శ్రీనివాస్, సంపత్ పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్

మరియు వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రతి ఆదివారం 'గోదావరి నది హారతి'

**భద్రాచలం, జనవరి 9 డిడి9 వార్త**

భద్రాచలంలో ఈ నెల 11న గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ తెలిపారు. గత రెండు శనివారాలలో భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద నిర్వహించిన నది హారతి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ప్రజల సౌకర్యం, స్థానిక సంప్రదాయాల పరిరక్షణ, అలాగే కార్యక్రమానికి మరింత విస్తృత భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఇకపై ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన



పెంపొందించడం, నది పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని గోదావరి నది సంరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు



# సంతాప సభలో నక్సలైట్ సానుభూతిపరులు...

**మంథని, జనవరి 09 (డిడి 9 వార్త)**

ముత్తారం మండలం మైదాబండ గ్రామానికి చెందిన కామ్రేడ్ శారద అక్క 5వ రోజు సంతాప కార్యక్రమం గ్రామంలో గంభీర వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మావోయిస్టు పార్టీ నక్సలైట్ సానుభూతిపరులు, మైదాబండ గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శారద అక్క చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

శారద అక్క ప్రజా ఉద్యమాల్లో చేసిన సేవలను, గ్రామ అభివృద్ధి, పేదల సమస్యలపై ఆమె చూపిన చిత్తశుద్ధిని ఈ సందర్భంగా పలువురు వక్తలు స్మరించుకున్నారు. ఆమె ఆలోచనలు, ఆశయాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.

ఈ సంతాప సభలో పాల్గొన్న వారు రెండు నిమిషాల మౌనం పాటించి మృతాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలందరూ ఏకమై శారద అక్కకు తుది నివాళులు అర్పిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.




# తెలంగాణ అంటేనే సాంస్కృతి సాంప్రదాయాలకు కేంద్రం

**మంథని జనవరి 09 (డిడి 9 వార్త)**

తెలంగాణ అంటేనే సాంస్కృతి సాంప్రదాయాలకు కేంద్రమని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల లో గెలుపొందిన వారికి ఆదిత్య హాస్పిటల్, కేకే క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ కళ్యాణి కుకడపు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల మరియు విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణము కలకలలాడింది. ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుర పోరుకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధం

- ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాలో సత్తా చాటిన సిపిఐ(ఎం)
- రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



**వైరా, జనవరి 9,డిడి 9 వార్త :**

పురపాలక సంఘాల ఎన్నికలకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన సిపిఎం పోరాడుతుందని అన్నారు. సిపిఎం పార్టీ ప్రజల్లో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పని చేయటం, పేద వర్గాల ప్రజలు, మహిళలు, రైతులు, కూలీలు, కార్మికులు, యువజనులు, విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పనిచేయడం వలన ప్రజల్లో పార్టీ బలం పెరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం తన సత్తాను చాటిందని, అధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలిచారని అన్నారు. ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాలో సిపిఐ(ఎం) సత్తా చాటి 26 సర్పంచులు, 33 ఉప సర్పంచ్ లు, 387 వార్డు మెంబర్లను గెలిచిందని గుర్తు చేశారు. నిస్వార్థంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం)ను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోడేపూడి వీరభద్రం, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, షేక్ జమాల్ సాహెబ్, మందడపు రామారావు, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, చావా కళావతి, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి రామారావు, తాటి ఏసు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, ముఖ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా జోలికొస్తే ఖబడ్దార్

- టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలను రద్దు చేసే కుట్రలో భాగంగా ములుగు జిల్లాకు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగించే ప్రయత్నం చేస్తుందన్న ఆవిడ,గ్రామపంచాయతీగా ఉన్న ములుగును జిల్లాను చేసి టిఆర్ఎస్ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాను తొలగించి ప్రజల అగౌరపరిచే ప్రయత్నాన్ని మానుకోవాలన్నారు,రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలను రద్దు చేయబోతుందనే ఊహాగానాల నేపథ్యంలో ములుగు జిల్లా ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని,ములుగు జిల్లా జోలికొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల చేత తిరుగుబాటును ఎదుర్కోక తప్పదని,ములుగు జిల్లా జోలికొస్తే భారీ ప్రజా ఉద్యమాన్ని లెవనెత్తుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గండి కుమార్,గొర్రె సమ్మయ్య,బైకానిసాగర్, మాదం సాగర్,దూడబోయిన శ్రీను,గరిక రఘు,రాణా ప్రతాప్ పోరిక శ్యామల్ నాయక్,రాజు, అబ్బాపూర్ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్,నాయకులు ఉయ్యాల భద్రయ్య,కిషన్,సుమన్ పాల్గొన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- హెల్మెట్ సీటు బెల్టు విధిగా ధరించాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వాహన చోదకులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ రెడ్డి తెలిపారు. వెంకటాపూర్ మండల కేంద్రం లోని జోహార్ పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి వాహనాలను నడపరాదని మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ట్రాఫిక్ సిగ్నల్ సంకేతాలను పాటించాలని నిర్దేశించిన వేగ పరిమితిలో వాహనాన్ని ఏకాగ్రతతో నడపాలని ఆయన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేష్మ అబ్దుల్ జాహిద్, ఉపాధ్యాయులు లలిత, సరిత, కవిత, అపర్ణ, దివ్య, సుధాకర్, మధుకర్, మహేందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరుణోదయ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు..

- **ముందుగానే వచ్చిన సంక్రాంతి శోభ. ఆడి పాడిన విద్యార్థులు..**

**మణుగూరు. జనవరి 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అరుణోదయ విద్యాలయంలో శుక్రవారం నాడు ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో శుక్రవారం



నాడు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు,అధ్యాపక బృందం అందరూ రంగు రంగుల రంగవల్లులను ఏర్పాటు చేసి, మద్యలో గొబ్బెమ్మలను ఉంచి చుట్టూ తిరుగుతూ సంక్రాంతి పాటలు పాడుతూ ఆడి పాడి సందడి చేశారు. విద్యార్థులు రకరకాల పతంగులను ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాదాసు.అరవిందకుమార్ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ ప్రకృతి సమ్మేళనంతో మిళితమై ఉన్నదని అన్నారు.ఆరుగాలం శ్రమించి వ్యవసాయం చేసిన రైతన్న తన శ్రమకు తగిన ప్రతిఫలాన్ని కళ్ళారా చూసుకుని ఆనందించే రోజే సంక్రాంతి అని, గాదెల నిండా ధాన్యం,ఇంటినిండా చుట్టాలు అరమరికలు లేకుండా అందరినీ ఒకచోట చేర్చేదే సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని,పిల్లాపాపలు అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం నాశనం చేసుకోవద్దు

- **డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి...**
- **పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**మంథని, జనవరి 9(డిడి 9 వార్త)**

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అలాగే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాల పై అవగాహన లో భాగంగా సే నో డ్రగ్* అనే నినాదం తో శుక్రవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరి



ఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రుల కు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డిసీపీ తెలిపారు. సైబర్ నేరాలపై డిసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్కిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. , గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్సై కొట్టే ప్రసాద్, బంజారా ప్రవచన కర్త ఎస్ పి. నాయక్ ఏఎస్ఐ బాలాజీ నాయక్, సిబ్బంది జంగిలి రమేష్ , దాసి సతీష్, శ్రీనివాస్, ఎండి పసియోద్దీన్ మండలం ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న వారే నిజమైన హెల్పింగ్ హాండ్స్

**మంథని, జనవరి 9. (డిడి 9 వార్త);**

ఆపదలో ఆదుకున్న చేతులే నిజమైన హెల్పింగ్ హాండ్స్ అని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొంతం అనిత కుమారుడు కొంతం చందు కి రోడ్డు ప్రమాదంలో తలకి తీవ్రమైన గాయం కావడంతో శస్త్ర చికిత్స కోసం సిటీ న్యూరో హాస్పిటల్ లో వైద్యం కోసం చేర్పించగా, వైద్యం కోసం సుమారు 10 లక్షలు ఖర్చు అవుతుండగా, నిస్సహాయ స్థితిలో నిరుపేద కుటుంబానికి చెందిన వారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరగా, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ... హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల కలిసి జమ చేసిన రూపాయలు 1,20,200,/,కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో,డీ



సీపీ రామ్ రెడ్డి , ఏసిపి మడత రమేష్ , సీఐ నక్క ప్రసాదరావు చేతుల మీదుగా బాధితుడి తల్లి అనిత కి అందించడం జరిగినది, మీదుగావారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగి సీఐ పోలీస్ శాఖ వారు హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనియమని, ఇలాంటి మంచి పనులు మునుముందు మరిన్ని చేయాలని వారి ఆకాంక్షని తెలియజేశారు, అలాగే హెల్పింగ్ హ్యాండ్స్ కి ఏ విధమైన సాయం కావాలన్న తాము అందిస్తామని తెలియజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ మాట్లాడుతూ సాయం అందించిన ప్రతీ హెల్పింగ్ హ్యాండ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మునుముందు కూడా హెల్పింగ్ హ్యాండ్స్ అందరి సహకారం ఇలానే ఉండాలని కోరారు. కొంతం అనిత మాట్లాడుతూ తన కుమారుడి ప్రాణాలను కాపాడిన ప్రతీ చేయికి రుణపడి ఉంటానని తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని సతీష్, మల్యాల విజయ్, సముద్రాల వేణుగోపాలచార్యులు,మహమ్మద్ జావీద్, నగునూరి నర్సయ్య, మహమ్మద్ అఫ్సర్,, కాస రవి, పెద్దపల్లి కుమార్,గర్రెపెల్లి వెంకన్న, బండి సంతోష్,నల్లెల్లి ఈశ్వర్, ఎండి తాజ్,ఈరగోణీ సాయి పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**మంథని, జనవరి 09 (డిడి 9 వార్త):**



మంథని మండలం సురయ్యపల్లి గ్రామంలో పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని విచారణ జరిపి నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన రైతు దుబ్బాక ఓదెలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి 40 కిలోల వడ్ల బస్తాకు 41.50 కిలోల తూకం వేసి జోకుతున్నారని, ఒక్కొక్క రైతు నుండి 50 కిలోల నుంచి 100 కిలోల వరకు వడ్లు మంచిగా లేవని తరుగు పేరిట కటింగ్ చేసి డబ్బులు రైతుల ఖాతాలో కొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంవత్సరం అతి వృష్టి వలన రైతులకు పంటలు రాక పెట్టుబడి కూడా ఎల్లక అనేక ఇబ్బందులు పడుతుండగా మార్కెట్ కు వచ్చిన రైతులను పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు దోచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని మార్కెట్ కు తీసుకువెళ్లి దాన్యన్ని తరుగు తీసిన ప్రకారం అమ్ముకోవాలని లేకుంటే ఇంటికి తీసుకువెళ్లాలని బెదిరిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చినట్లు డబ్బులు కట్ చేసి రైతులకు కొట్టిస్తున్నాడని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సురాయ్యపల్లి పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



# వృద్ధురాలి మెడలో చైన్ చోరీకి ప్రయత్నం

**మంథని, జనవరి 09 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో వృద్ధురాలిపై చైన్ చోరీకి ప్రయత్నం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బేగంపేట గ్రామానికి చెందిన కుంట మల్లమ్మ (75), భర్త లక్ష్మీ నర్సయ్య, తెనుగు కులానికి చెందిన వృద్ధురాలు.

సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో మల్లమ్మ ఇంటి సమీపంలో ఉన్న సమయంలో, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు చైన్‌ను లాగేందుకు ప్రయత్నించారు. ఆమె తీవ్రంగా ప్రతిఘటిస్తూ వెంటనే "దొంగ దొంగ" అంటూ కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు అప్రమత్తమయ్యారు. దీంతో భయపడిన దొంగలు బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యారు.

ఘటన సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ గౌడ్ బాధిత మహిళతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి కుమారుడు లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై టి. శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో వరుసగా జరుగుతున్న చైన్ చోరీల ప్రయత్నాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని, సాయంత్రం వేళల్లో వృద్ధులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



# కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 9:**

బయ్యారం మండలంలోని కొత్త పేట సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు నేడు రెండో శనివారం సందర్భంగా సబ్ స్టేషన్ మారమ్మత్తుల కొరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.విద్యుత్ తీగల మరామత్తులు,నూతన పోల్స్ వేయడం తదిరత పనుల నేపథ్యంలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడనుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

---

# ఆర్.జి–1 ఏరియాలో డైరెక్టర్ తిరుమలరావు పర్యటన

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**

ఆర్.జి-1 ఏరియాలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు శుక్రవారం (09012026) పర్యటించారు. ఉదయం 10 గంటలకు రామగుండం ఏరియా-1 వర్క్‌షాప్‌ను సందర్శించిన ఆయన ముందుగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ...పని చేసే ప్రదేశాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, బొగ్గు ఉత్పత్తిలో ఉద్యోగుల భాగస్వామ్యం, సంస్థ భద్రత, ఉద్యోగుల సంక్షేమంపై వివరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, మహిళా ఉద్యోగుల సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జి-1 ఏరియా జి.యం డి. లలిత్ కుమార్, ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈఅండ్ ఎం) విజయ్ శేఖర్ బాబు, ఏ.జి.యం (ఈ అండ్ ఎం) రామ్మోహన్, డి.జి.యం (ఈ అండ్ ఎం) జితేందర్ సింగ్, ఫిట్ సెక్రటరీ బలుసు రవి, అధికారులు చంద్రశేఖర్, రాజ్ కుమార్, హరీష్ కుమార్, రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పా ల్గొ న్నా రు . అనంతరం డైరెక్టర్ సిహెచ్‌పి (సిహెచ్ పి)ను సందర్శించి అక్కడి ఉద్యోగులతో మాట్లాడారు. అత్యధికంగా 135 రేకులు పంపినందుకు ఉద్యోగులను అభినందించారు. కంపెనీ అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహిస్తే గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలిపారు. అక్కడి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఆయనను సన్మానించారు. తదుపరి మేడిపల్లి ఓసిపిని (ఓసిపి) సందర్శించి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల సన్మానం అనంతరం ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జి.యం సోలార్ సీతారాం, ఎం.ఓ.సి.పి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్. రమేష్, ఏ.జి.యం సోలార్ శ్రీనివాస్, డి.జి.యం (ఈఅండ్ఎం) జితేందర్ సింగ్, డి.జి.యం సివిల్ వరప్రసాద్, ఏ.ఎస్.ఓ లక్ష్మిరాజు, డి.జి.యం ఎక్స్‌ప్లోరేషన్ రమేష్, ఎస్టేట్స్ సాంబశివరావు, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఆర్.జి-1 టి.టి.సి (టిటిసి)ను సందర్శించి హెచ్.ఈ.ఎం.ఎం సిమ్యులేటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం (ఈఅండ్ ఎం) రామ్మోహన్, ఏ.జి.యం ఎస్.టి.పి.పి ఆర్.జి అండ్ బిపిఏ కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

- **ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం ఆలయం నిలుస్తుంది.**
- **గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ**
- **ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారు.**
- **మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని, ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని, మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

మేడారం జాతర లో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు. ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. గద్దెల పునరుద్ధరన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. జాతర లో మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి బొంగు చికెన్, ఇప్ప పువ్వు లడ్డు ప్రత్యేక దుకాణాలు పెట్టించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు. తదనంతరం జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి మేడారం ,పసర మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించుకుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘా తో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణం లో భక్తుల రద్దీని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం 20కి పైగా డ్రోన్‌లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# బండారుపల్లి మోడల్ స్కూల్ ను సందర్శన

- **హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాకూర్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో ని పీఎం శ్రీ మోడల్ స్కూల్, బండారుపల్లి ని ఈరోజు హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాకూర్, ఆ రాష్ట్ర విద్యా శాఖ సెక్రెటరీ రాజేష్ శర్మ, రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆశిష్ కోహ్లీ మరియు డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అమర్జీత్ శర్మ మరియు ఇతర ఉన్నతాధికార బృందం సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో అమలు జరుగుచున్న వివిధ పథకాల అమలు తీరుని అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నుండి పాఠశాల కు అందుతున్న వివిధ ప్రోత్సాహకాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర విద్యాశాఖ అద్వ ర్యంలో అమలు జరుగుచున్న కార్యక్రమాల తీరుతెన్నులు స్వయంగా చూసి తెలుసుకొని చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. వొకేషనల్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.

హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రితో సంభాషించిన పాఠశాల విద్యార్థులందరికి హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ తరుపున మిఠాయిలు పంచిపెట్టడం కోసం 10000 రూపాయలను ప్రిన్సిపాల్ దేవకీ కి అందచేశారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ.సంపత్ రావు , జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మంథని మున్సిపాలిటీ ఎందుకు కీలకం..?

- **పీఠం ఎక్కితే మరో ఎమ్మెల్యే అనే భావనేనా....**

**మంథని, జనవరి 09(డిడి 9 వార్త);**



మంథని ప్రాంత రాజకీయాల్లో కీలక మలుపుగా మారబోతున్న అంశం మంథని మున్సిపాలిటీ ఏర్పాటు. ప్రభుత్వం త్వరలో మున్సిపల్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో మంథని పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. సాధారణంగా ఒక పట్టణానికి మున్సిపాలిటీ హోదా రావడం పరిపాలనా మార్పే కాకుండా, రాజకీయంగా కూడా పెద్ద ప్రభావాన్ని చూపిస్తుంది.

**అభివృద్ధికి కొత్త దిశ**

మున్సిపాలిటీ ఏర్పాటుతో మంథనికి పట్టణ అభివృద్ధి నిధులు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు పారిశుధ్యం, స్ట్రీట్ లైటింగ్ పట్టణ ప్రణాళికతో కూడిన అభివృద్ధి వంటి అంశాల్లో గణనీయమైన మార్పు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటివరకు గ్రామపంచాయతీ లేదా ఇతర స్థానిక సంస్థల పరిధిలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుందనే ఆశ ప్రజల్లో ఉంది.

**రాజకీయంగా ఎందుకు హాట్ సీట్?**

మంథని మున్సిపాలిటీ అంటే కేవలం ఒక పరిపాలనా సంస్థ కాదు...

**మునిసిపల్ చైర్మన్ పీఠం**

వార్డుల రాజకీయాలు స్థానిక నాయకత్వానికి పరీక్ష ఈ మూడు అంశాలు కలిసి మంథనిని రాజకీయంగా హాట్ స్పాట్‌గా మారుస్తున్నాయి. మున్సిపల్ పీఠం దక్కితే రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుందన్న విశ్లేషణ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

**వ్యక్తిగత ఇమేజ్ కీలకం**

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ కన్నా వ్యక్తిగత ఇమేజ్ కీలకమనే అభిప్రాయం బలంగా ఉంది.

**ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరు?**

**అభివృద్ధి పనుల్లో ముందున్నది ఎవరు?**

**ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడు ఎవరు?**

అన్న అంశాలే ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేయనున్నాయి. యువత, మధ్యతరగతి ఆశలు మంథని మున్సిపాలిటీపై యువత, మధ్యతరగతి వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, పట్టణ సౌకర్యాలు పెరుగుతాయన్న ఆశతో మున్సిపాలిటీ ఏర్పాటును కీలకంగా చూస్తున్నారు. ముందే మొదలైన రాజకీయ కదలికలు నోటిఫికేషన్ ఇంకా రాకముందే నేతల ఇళ్లలో సమావేశాలు కార్యకర్తల సమీకరణ సోషల్ మీడియాలో పేర్ల ప్రచారం మొదలవడం మంథని మున్సిపాలిటీ ప్రాధాన్యతను స్పష్టంగా చూపిస్తోంది.

**మొత్తం మీద...**

మంథని మున్సిపాలిటీ = అభివృద్ధి + అధికారం + భవిష్యత్ రాజకీయాలకు దారి అనే సమీకరణే ఈ ఎన్నికలను అత్యంత కీలకంగా మారుస్తోంది.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**భూపాలపల్లి జనవరి 9 ( డిడి 9 వార్త )**

తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమణ రావు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమం సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల ఆవరణలో సంక్రాంతిని ప్రతిబింబిపజేసే పతంగుల పోటీలను నిర్వహించారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ తెలుగు భాషను, సంస్కృతిని, కళలను పరిరక్షించవలసిన బాధ్యత నేటి యువతరం పై ఉందని, విలువైన మన సంప్రదాయాలనుభావితరాలకు అందజేయవలసి ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రుక్సానా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కవిత, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ జి చంద్రకళ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీధర్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది సభ జయప్రదానికై పోస్టర్ల ఆవిష్కరణ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 9:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కదలి రావాలని శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు.దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు.40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు.ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాందెడ్ల పద్మ,గంగరబోయిన రాజు,రైతు సంఘం మండల అధ్యక్షుడు మందనపు రాజు, మాజి మండల కార్యదర్షి ములుపూరి లక్ష్మి, నారాయణ,

ఏఐవైఎఫ్ మండల కార్రదర్షి రవి, సారయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ యువ కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలి

- **సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సీఐటీయూ నాయకులు భూక్య రమేష్ డిమాండ్.**
- **ప్రమాదంలో మరణించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన సీఐటీయూ నాయకులు.**

**డిడి9వార్త / రామగుండం జనవరి 10:**

బైకు ప్రమాదంలో మరణించిన యువ సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు గోగ్గల పెద్దిరాజు కుటుంబ నివాస ప్రాంతమైన పాత కొత్తగూడెం కాలని కి వెళ్లి, పరామర్శించారు. కుటుంబానికి న్యాయం చేయాలని సింగరేణి అధికారులకు డిమాండ్ చేశారు . ప్రతి కార్మిక కుటుంబానికి సీఐటీయూ యూనియన్ ఎల్ల వేళల అండగా నిలబడతామన్నారు. రెండు రోజుల క్రితం బైక్ ప్రమాదంలో మరణించిన గొగ్గల పెద్దిరాజు కుటుంబ సభ్యులను , సతీమణి రేష్మను సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. గొగ్గల పెద్దిరాజు కుటుంబ సభ్యలను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి సంతాపాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యలతో సిఐటియు నాయకులు మాట్లాడుతూ గొగ్గల పెద్దిరాజు స్థానంలో అతని భార్యకి రేష్మ కు ఉద్యోగం ఇవ్వాలని సింగరేణి అధికారులు కోరారు. ఆ కుటుంబానికి సింగరేణి యాజమాన్యం చొరవ తో బ్యాంకు తరపున ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చేలా సింగరేణి అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. పెద్దిరాజు అకాల మృతికి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. పరామర్శించిన వారిలో సిఐటియు నాయకులు బానోతు మంగీలాల్, స్తానిక యువకులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు.

# రోడ్ సేఫ్టీపై ప్రత్యేక చర్యలు



- **డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.**
- **విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో ములుగు జిల్లా డీటీఓ కార్యాలయంలో ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఈఐబీ, ఆటో, టాటా మ్యాజిక్, లారీ డ్రైవర్లకు నిపుణ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి చుక్కలు, మందులు అందజేశారు. వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంతో కీలకమైనదని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆర్ టి ఓ శ్రీనివాస్ అధికారులుఈ సందర్భంగా పేర్కొన్నారు. కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉండటంతో, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. అదే విధంగా, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వెంకటాపూర్ మండలంలోని జోహార్ పాఠశాలలో పాదచారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, పాదచారుల భద్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనేది డ్రైవర్లకే కాకుండా పాదచారులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే రోడ్డు నియమాలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# చర్చి పనులకు శంకుస్థాపన

**భూపాలపల్లి జనవరి 9 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కల్వరి గాస్పర్ చర్చ్ పనులకు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలూ సమాజానికి శాంతి, ఐక్యత, సేవా భావాన్ని బోధిస్తాయన్నారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే విధంగా చర్చి నిర్మాణం జరగడం ఆనందకరమని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడటం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.

డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్...

భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో నూతనంగా ముద్రించిన దైనందినిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిబాబా బోధనలు సమాజానికి శాంతి, సేవా భావం, మానవత్వాన్ని ప్రసాదిస్తాయని అన్నారు. దైనందిని ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు, పూజా విధానాలు మరింత చేరువవుతాయని తెలిపారు. భక్తి, నైతిక విలువలు పెంపొందే కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.





## అశ్వరావుపేట ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో మెగా రైతు మేళా లొ పాల్గొన్న వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి. .

**అశ్వరావుపేట :(డిడి 9 వార్త)**

ఈరోజు స్థానిక అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో 8 కోట్ల రూపాయలతో గర్ల్స్ హాస్టల్ మరియు బిటి రోడ్డు శంకుస్థాపన చేసిన మంత్రులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఫుడ్ స్టాల్ ను సందర్శించి, అనంతరం జరిగిన రాష్ట్ర స్థాయి రైతు మేళా సభలో పాల్గొన్న రాష్ట్ర ఇరిగేషన్,మరియు సివిల్ సప్లై మంత్రి వర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ గారు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ప్యాడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,ప్రభుత్వ ఉన్నత అధికారులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో వెంగళరావు సాగర్, మొఖమామిడి ప్రాజెక్ట్, అశ్వరావుపేట అంకమ్మ చెరువు, గుమ్మడవెల్లి ప్రాజెక్ట్ పలు సమస్యల గురించి మంత్రులకు వివరించారు వారు సానుకూలంగా స్పందించినారు

నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తమ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ 805 కోట్ల రూపాయలతోసీతారాం ప్రాజెక్టు పనులు నాలుగో పంపు హౌస్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీరు అందించాలని ఆ యొక్క నీటితో అశ్వరావుపేట దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు వచ్చి రైతులకు రెండు పంటలకు నీరు అందిస్తుందని ఇప్పటికే 145 లక్షలు మెట్రిక్ టన్నులు వరి రైతుల పండించారని వీటిని తెలంగాణ గవర్నమెంట్ కాంటాలు వేసిన మూడు రోజులకే రైతు ఎకౌంట్లో జమయితాయని మరియు రైతు బోనస్ తొందర్లోనే రైతు అకౌంట్లో జమైతే అని ఆయన తెలిపారు రైతులకు 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నా జీవిత కోరిక ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం సీతారాం ప్రాజెక్టు గోదావరి జలాలు 10 లక్షల ఎకరాలలో పచ్చని పామాయిల్ తోటలతో పొరవెల్లాలని నా రైతు సోదరులు చిరునవ్వులతోటి జీవిత కాలంలో ఈ రకంతో లోటులేకుండా వ్యవసాయం సాగించాలని ఏకైక కోరికతో ఆ ప్రాజెక్టు ఉత్తముకుమార్ రెడ్డి చేతుల మీదుగా పూర్తి కావాలని ఆశిస్తున్నాను

నాలుగో పంపు హౌస్ పూర్తి చేసి అశ్వరావుపేట దమ్మపేట మండలాలకు అలాగే అంకమ్మ చెరువుకి నిలిచి నా కోరిక తీర్చుకుంటా ఆయిల్ పాములో అంతర పంటలు కోకో జాజి వక్క మిరియం సాగుతో రైతులకు అధిక లాభాలు ఇప్పుడు 35% ఉన్న 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ సన్న కారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు అని తుమ్మల అన్నారు ఆ తర్వాత సీతారాం ప్రాజెక్టు రివ్యూలో మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు




# పాత పెన్షన్ పునరుద్ధరించాలి

- **నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన**

**భద్రాచలం, జనవరి 9 ( డిడి9 వార్త )**

సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి పూర్తి స్థాయి మినహాయింపు ఇవ్వాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా భద్రాచలంలో శుక్రవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొర్రాజుల గుట్ట ఉన్నత పాఠశాల, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, తాతకుడి సెంటర్ ప్రాథమిక పాఠశాల, యుపిఎస్ జగదీష్ కాలనీ, బీసీ గురుకులం, మైనార్టీ గురుకులం పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, కొర్రాజుల గుట్ట జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కొనకంచి శ్రీనివాస్, భద్రాచలం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి జాక్టో

**బోనకల్,జనవరి09,(డీడీ9 వార్త):**



2010 కంటే ముందునియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని కోరుతూ శుక్రవారం బోనకల్ మండల జాక్టో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ 2010 కంటే ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆర్టీఈ చట్టం 2009లోని క్లాజ్ 23(1) ని సవరించి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని , ఎన్ సి టి ఇ నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ సమస్య వలన రాష్ట్రంలోని 45 వేలమంది ఉపాధ్యాయులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కల్పించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన రంగారావు, సీనియర్ నాయకులు కె. లక్ష్మణరావు,యన్ నాగ మహేష్, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వర రావు, నరేంద్ర సింహా, మండల ఉపాధ్యక్షురాలు కే సౌభాగ్య లక్ష్మి, బానోతు. రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి అప్పారావు, సురేష్, మురళీకృష్ణ, జి .శ్రీనివాసరావు ,తిరుపతిరావు, శశికళ, కే సురేష్ ,సత్యానందం హరికృష్ణ సానం ప్రసాద్, సరస్వతి, ప్రశాంతి, సిహెచ్ విజయలక్ష్మి, ముంతాజ్ ఖాతుమ్, పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రత్యేక వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 09, డీడీ9 వార్త :**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థలోని వివిధ ఏరియా ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి శుక్రవారం రెండో రోజు కూడా ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగింది. డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ప్రభుత్వ వైద్య నిపుణులు ఇంటర్వ్యూ ప్యానల్ గా పకడ్బందీగా ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. రెండవ రోజున 7 అనస్థీటిస్ట్ పోస్టులు, 1 పాథాలజీ, 1 సైకియాట్రిస్ట్ పోస్టులతో పాటు 3 హెల్త్ ఆఫీసర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు రోజుల్లో కలిపి 32 స్పెషలిస్ట్ డాక్టర్ల ఎంపిక కోసం మొత్తం 135 మంది యువ వైద్య నిపుణులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నియామక ప్రక్రియ అనంతరం త్వరలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా హాస్పిటల్ లలో వైద్య నిపుణులను కేటాయించడం జరుగుతుందని వైద్యశాఖ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పర్సనల్ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ & రిక్రూట్ మెంట్ సెల్) మురళీధర్ రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల పాల్గొన్నారు.

# కొడవటంచ పనులు త్వరగా పూర్తి చేయాలి



**భూపాలపల్లి జనవరి 9 (డిడి 9 వార్త)**

ఈ నెలాఖరు నాటికి కొడవటం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం నాడు ఆయన కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి రెవెన్యూ ,దేవాదాయ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు శాఖల అధికారులు తో దేవాలయ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 12వ తేదీలోగా అందజేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే చేపట్టిన పనులకు సంబంధించిన ఎంబి రికార్డును ఈ నెల 19వ తేదీలోగా పూర్తి చేయాలని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సమీక్షకు ముందు దేవాలయ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చే నెలలో దేవాలయానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉందని, ప్రాధాన్యతనుదృష్టిలో పెట్టుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈఈకి సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు సమన్వయంతో చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు పనుల కొరకు ప్రతి పాదనలు, పూర్తి అయిన పనులకు ఎంబి రికార్డులను అందచేయాలని సూచించారు. వీరి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, పిఆర్ ఎస్ఈ చక్రవర్తి, దేవాదాయశాఖ ఈఈ దుర్గ ప్రసాద్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎఫ్ఓ అప్పల కొండ, తహసీల్దార్ శ్వేత, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు ఉన్నారు.

# ఆర్.జి–3 ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం)

- **యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి**



**మంథని, జనవరి 09 (డిడి 9 వార్త);**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్.జి-3 ఏరియాలో డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం. తిరుమల రావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా రామగుండం-3 ఏరియా జి.యం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యంత్రాల పనితీరు, ఉత్పత్తి పురోగతి, భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ సూచించారు. యంత్రాలు ఎక్కువ సమయం అందుబాటులో ఉండేలా నిర్వహణ చర్యలను మెరుగుపరచాలని, పనివిధానంలో అవసరమైన మార్పులు తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఓ.సి-1 డంపు వద్ద నిర్మాణంలో ఉన్న 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను పరిశీలించారు. సోలార్ ప్లాంట్ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు తీసుకుంటున్న చర్యలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్ వివరించారు.

తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్యతో పాటు ఇతర అధికారులు డైరెక్టర్‌ను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సోలార్ జనరల్ మేనేజర్ సీతారామం, ఎస్వోటు డైరెక్టర్ వై. విజయశేఖర బాబు, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటు జి.యం ఎం. రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి. శంకర్, ఏరియా సర్వే ఆఫీసర్ జనార్ధన రెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం..

- **శరణు ఘోష తో మారుమ్రోగిన కూనవరం గ్రామం**
- **స్వామి అప్ప,శరణమప్ప అంటూ శబరిమలకు బయలుదేరిన కన్నె స్వాములు.**

**మణుగూరు. జనవరి 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామంలో గత నలభై రోజులుగా అకుంఠిత దీక్షతో మాలవేసుకుని భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి నిత్యపూజలు,అభిషేకాలు చేసి స్వామిని సేవించిన భక్తులు అందరూ తమ దీక్షను పరిపూర్ణం చేసుకుని ఆ శబరి గిరీశుని దర్శనానికి శుక్రవారం నాడు ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు. కూనవరం గ్రామం లోని శ్రీ ధర్మ శాస్తా దీక్షా మందిరంలో శుక్రవారం ఉదయం నుండే సందడి వాతావరణం నెలకొంది.స్వాముల చుట్టాలు,బంధువులతో గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుండే స్వామి వారి పూజా కార్యక్రమం అనంతరం కాసయ్య గురుస్వామి, శ్రీను గురుస్వామి, నాగేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి కట్టి శబరిమల యాత్రకు సిద్ధం చేశారు.అనంతరం స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు ,బంధువులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం స్వాములంతా గ్రామవీధుల గుండా అయ్యప్ప భజనలు చేస్తూ వారి వాహనం వద్దకు పాదయాత్ర గా బయలుదేరివెళ్లారు.







# దసరా మండపంలో రామయ్యకు ఘనంగా రాపత్తు ఉత్సవం

**భద్రాచలం, జనవరి 9 ( డిడి9 వార్త )**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా చివరగా శుక్రవారం దసరా మండపంలో రాపత్తు సేవ నిర్వహించారు. ఈ రాపత్తు ఉత్సవంలో కోలాటాలు, భజనల మధ్య స్వామివారు వేంచేయగా, కళాకారుల సంగీత గానం, నృత్యాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా.ఎస్. ఎల్. కాంతారావు, డా. బి. సుబ్బరాజు, ఎస్. ఎన్.వి రామారావు, డా పి. రాజశేఖర్, డా జి.వి.వి. సుదర్శన్రావు, డా, జయభారతి, డా.వి, మోహన్‌రావు, డా.బి. సీతారామరాజు, జి.రాజారెడ్డి, పి.రమేష్, అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా నేటి నుంచి రామాలయంలో విలాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి.



# వైభవంగా భక్త రామదాసు 393వ జయంతి ఉత్సవాలు

- **జనవరి 23 నుంచి 27 వరకు వాగ్గేయకారోత్సవాలు**
- **గోడపత్రికను ఆవిష్కరించిన దేవస్థానం ఈవో దామోదర రావు**

**భద్రాచలం, జనవరి 9 (డిడి9 వార్త)**


దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రంలో పరమ భక్తాగ్రేసరుడు కంచర్ల గోపన్న (శ్రీ భక్త రామదాసు) 393వ జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని దేవస్థానం ఈవో శ్రీ కే. దామోదర్ రావు శుక్రవారం దేవస్థాన కార్యాలయంలో ఆవిష్కరించారు.

**ఐదు రోజుల పాటు సంగీత నీరాజనం:**

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. జనవరి 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ వాగ్గేయకారోత్సవాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంగీత విద్వాంసులు ఈ కార్యక్రమంలో పాల్గొని రామదాసు కీర్తనలతో స్వామివారికి స్వరార్చన చేస్తారని పేర్కొన్నారు.

**ముమ్మరంగా ఏర్పాట్లు**

ఉత్సవాలకు వచ్చే భక్తులకు, సంగీత కళాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వెల్లడించారు. రామదాసు భక్తి సామ్రాజ్యాన్ని, ఆయన సంకీర్తనల విశిష్టతను చాటిచెప్పే ఈ వేడుకల్లో భక్తజనం, సంగీత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు శ్రీ శ్రావణ్ కుమార్, శ్రీ భవాని రామకృష్ణ మరియు ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో లావణ్యా శివకృష్ణ దంపతులకు ఘన సన్మానం

**బోనకల్,జవనరి09,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలో 9వ వార్డు నెంబర్ గా ఎన్నికైన లావణ్య శివకృష్ణ దంపతులు శివకృష్ణ గురుకుల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసే గురుకుల పాఠశాలలో విద్యా విధానంపై అవగాహన ఉండటంతో గురుకుల విద్యాలయాల అడ్మిషన్స్ నోటిఫికేషన్ రావడంతో అనేకమంది పేద విద్యార్థులు అప్లికేషన్ చేసుకునే విధానం తెలియక కొంతమంది విద్యార్థులు సీట్లు కోల్పోతున్నారని వారికి ఏ విధంగా అప్లై చేసుకోవాలనే దానిపైన అవగాహన కల్పిస్తూ పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో అప్లికేషన్ చేయడం జరుగుతుంది.బోనకల్లు, పరిస ప్రాంతాల్లో అనేకమంది పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారని గుర్తించి మధిర స్వేరోస్ నియోజకవర్గ కమిటీ వారు శుక్రవారం లావణ్య శివకృష్ణ దంపతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర స్వేరో నియోజకవర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ స్వేరో, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ స్వేరో, బోనకల్లు ఉప సర్పంచ్ బానోత్ కొండ, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ రాథోడ్, తిరుమలాపురం సర్పంచ్ వీరబాబు స్వేరో, తిమ్మినేనిపాలెం 3వ వార్డ్ నెంబర్ మీరా సాహెబ్, స్వేరో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

---



# అలరించిన రంగవల్లుల పోటీ

- **డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హవీలా**

**భద్రాచలం, జనవరి 9 డిడి9 వార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో విద్యార్థులకు మొదటి, రెండు, మూడు మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంటి ముందు మరియు కళాశాల పాఠశాలల్లో పరిసరాలు శుభ్రంగా చేసి కల్లాపు చల్లి అందమైన రంగవల్లులు వేయటం వలన సిరి సంపదలతో పాటు ఇంటిల్లిపాది ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పదికాలాలపాటు జీవిస్తారని భద్రాచలం డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కపిల భారతి,రాగసుమ,శ్రీలత,సుధాకర్ డాక్టర్ సమీరా ఇతర అధ్యాపక బృందం,సిబ్బంది పాల్గొన్నారు.





# సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్
# ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






- **తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రైవేటు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలని కల్పించింది**
- **తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల నిరుద్యోగులు రాష్ట్రంలో ఉన్నారు ప్రైవేటు రంగంలో పెట్టుబడులని ఆకర్షించాలి**
- **త్రిబుల్ ఐటీ యానం ఒక కోటి 50 లక్షలు వస్తుంది అంటే వాళ్లకు మంచి ప్యాకేజీలు ఉన్నట్టే**
- **రాష్ట్రంలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీకి శ్రీకారం చుట్టపోతున్నాం**
- **తెలంగాణ రాష్ట్రానికి నీళ్ల కోసం పంచాయతీ కావాలా ?**
- **పరిష్కార దిశగానే నడుచుకుంటా**
- **రెండు రాష్ట్రాల మధ్యలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కోసమే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99వార్త(డిసెంబర్09)...**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజవర్గం రావిర్యాలలో శుక్రవారం నాడు సుజన్ మెడికర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి మాట్లాడుతూ 1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడగలుగుతోందన్నారు.జర్మన్టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీలో గొప్ప సంస్థనుఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లోభావనగా సుజెన్ మెడికేర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషం,గ్లోబల్సమ్మిట్ ద్వారా తెలంగాణ పాలసీ డాక్యుమెంట్ ను విడుదల చేశామని తెలిపారు. క్యూర్, ప్యూర్,రేర్ మూడు భాగాలుగా తెలంగాణ అభివృద్ధి ఉంటుందని, 2034,నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా, 2047 నాటికి 3 ట్రిలియన ఎకానమిగాతెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యూర్, ప్యూర్ పై ఆధారపడి ఉంటుందని, ప్రపంచంలోని గొప్ప నగరాలతో హైదరాబాద్, తెలంగాణ పోటీపడుతోందని, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్ లతో తెలంగాణ పోటీపడుతోంది అందులో భాగంగా యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.దేశంలో ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్స్ లో40 శాతం తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతున్నాయి ప్రపంచమే మనవైపు చూసేలా ఫార్మా రంగంలో రాణిస్తున్నామని, మన దగ్గర చదువుకుని వెళ్లిన వారు గ్లోబల్కం పెనీలకు సీఈవోలుగా ఉన్నారని తెలిపారు. ఇది మనకు ఎంతో గర్వకారణం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా? నీళ్లుకావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటా, వివాదం కావాలా? పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారం కావాలని కోరుకుంటా నీళ్ల వివాద ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదు రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను




విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ వేదికగావిజ్ఞప్తి చేస్తున్నా కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు అడ్డంకులు పెట్టకండి అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వ నిధులురావడంలేదు, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది మేం వివాదం కోరుకోవడంలేదు, పరిష్కారం కోరుకుంటున్నాం రాజకీయ ప్రయోజనాలు కాదు ప్రజల ప్రయోజనాల కోసం,రైతుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తున్నామని అన్నారు.

తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించకుంటే సమస్యలుపరిష్కారం అవుతాయి ఇందుకోసం పక్క రాష్ట్రంతో చర్చలు కొనసాగుతాయి పక్కరాష్ట్రాలతో మేం వివాదాలు కోరుకోవడం లేదు అది ఏపీ అయినా,కర్ణాటక అయినా,తమిళనాడు అయినా, మహారాష్ట్ర అయినా పరస్పర సహకారమే కోరుకుంటున్నాం రాబోయే,పదేళ్లల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ఉంటున్నామని గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రాష్ట్ర పరిశ్రమలు & ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు పట్నం సునీత మహేందర్ రెడ్డి, తీగలఅనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,టిజిఐఐసి వైస్ ఎండి శశాంక(ఐఏఎస్),డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్షహనావాజ్ఖాసీం ,టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ,సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులుపాల్గొన్నారు...

# ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

- **తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్.**
- **రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం.**




**డిడి9వార్త / రామగుండం జనవరి 10:**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఈరోజు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లి లోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు.బీసీ వెల్ఫేర్ శాఖ నుండి రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ వాడుతామని, సీట్ బెల్ట్ పెట్టుకుంటామని, వాహన సంబంధిత అన్ని పత్రాలు సరిగా ఉంచుకునేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించి వారి వద్ద నుండి ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తాం అని అండర్ టేకింగ్ పత్రం తీసుకురావాలని విద్యార్థులకు పత్రాలు అందజేయడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ ట్రాఫిక్ అనిల్ కుమార్, ఎస్ ఐ సహదేవ్ సింగ్, ప్రిన్సిపాల్ మణిదీప్తి. మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులు,మహిళల భద్రత కల్పించడమే మా లక్ష్యం

- **ఆపరేషన్ స్మైల్-XIIలో సైబరాబాద్ షీ టీం బృందాలు**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి99వార్త(డిసెంబర్09)...**
మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 03.01.2026 నుండి 09.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్ XIIలో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (హెచ్ టీ వి) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 49 జెజె చట్టం కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, అంటే 200 మంది బాలురను మరియు 15 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు.సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 127 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా,బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 59 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు.వీరిలో 63,పార్టీ కేసులు నమోదు కాగా,మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు.అదేవిధంగా, మహిళల నుండి అందిన 17 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు/ సీడిఈడబ్ల్యూ (సి డి ఈ డబ్ల్యూ ) కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు.ఈ కేంద్రాల ద్వారా 31 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీటీం బృందాలు మానవ అక్రమ రవాణా ,బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం,సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 6,615 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, నేరాల నివారణ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# కుక్కల బెడద నివారణకు చర్యలు

- **కుక్కల బెడద నుంచి నివారణ చర్యలు చేపట్టిన సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ**
- **అభినందనలు తెలిపిన గ్రామస్తులు**



**బోనకల్,జవనరి09,(డీడీ9 వార్త):**
కుక్కలను చంపకుండా వాటిని నివారించేందుకు బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ గురువారం కుక్కల బెడద పై నియంత్రణ చర్యలు చేపట్టారు. గ్రామంలో ప్రజలకు, చదువుకునే పిల్లలకు కుక్కల బెడద నుండి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకంగా కుక్కలను పట్టే స్పెషలిస్టులను పిలిపించి గ్రామంలోని కుక్కలను పట్టించి జనసంచారం లేని సురక్షిత అడవి ప్రాంతంలో విడిచి పెడుతున్నారు. ఖర్చు ఎక్కువైనా కుక్కల నివారణకు చర్యలు చేపడుతున్న సర్పంచ్, ఉప సర్పంచ్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ముందుగా గ్రామంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతోనే కుక్కలను పట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని గ్రామ ప్రజల నుండి తమ దృష్టికి ఫిర్యాదులు అందాయని, అందుకే ప్రజల శ్రేయస్సు కొరకు త్వరితగతిన కుక్కల బెడద నుంచి నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ముందు ముందు గ్రామంలో కోతులు, కుక్కల బెడద లేకుండా మరింత నివారణ చర్యలు చేపడతామని, దీనికి గ్రామ ప్రజలు కూడా గ్రామపంచాయతీ వారికి సహకరించాలని, గ్రామ ప్రజలు సహకారం ఉంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు నడిపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపడతామని వారు కోరారు.

# గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

- **రంగవల్లులు, పతంగుల పోటీలు, హరిదాసు వేషధారణతో కళకళలాడిన వేడుకలు**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**
స్థానిక గాంధీనగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థులు మరియు పోషక మహిళామణుల కోసం రంగవల్లి పోటీలు నిర్వహించగా, బాలురకు పతంగుల పోటీలు ఏర్పాటు చేశారు.
ఈ వేడుకల్లో హరిదాసు వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు వివిధ సంప్రదాయ వేషధారణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ప్రకృతితో మమేకమైన గొప్ప పండుగని తెలిపారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన పంట చేతికి వచ్చి ఆనందపడే కాలమిదేనని, పంట ఇచ్చిన నేలతల్లికి, ప్రకృతికి, సూర్య భగవానునికి కృతజ్ఞతలు తెలియజేసే పండుగగా సంక్రాంతిని అభివర్ణించారు. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా పిలుస్తారని, దక్షిణాయనం నుంచి ఉత్తరాయనంలోకి ప్రవేశించే ఈ సమయం పుణ్య సమయమని విశ్వసిస్తారని తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు ఎంతో విశిష్టమైనవని, ఈ రోజుల్లో దానధర్మాలు చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని వివరించారు. ప్రత్యేకంగా కనుమ రోజున వ్యవసాయానికి తోడ్పడే పశువులను స్నానం చేయించి, పూలదండలతో అలంకరించి పూజించడం ద్వారా పశువుల్లో దైవత్వాన్ని దర్శించడం మన సంస్కృతిలోని విశేషమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ట్రినిటీ డిగ్రీ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై టాస్క్ శిక్షణా కార్యక్రమం

- **ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**
స్థానిక మార్కండేయ కాలనీలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ శ్రీమతి కౌసల్యా సింగ్ పాల్గొని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాట్లాడే తీరు, ఆత్మవిశ్వాసం, ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను ఉదాహరణలతో వివరించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చురుకుగా స్పందిస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకునే దిశగా అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ట్రైనర్ కౌసల్యా సింగ్‌ను విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. యుగంధర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. రాకేష్, అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గోశిక ప్రకాష్ కుటుంబానికి పదో తరగతి మిత్రుల ఆత్మీయ ఆసరా

- దశదినకర్మ రోజున రూ.58 వేల ఆర్థిక సహాయం అందజేత – స్నేహానికి నిలువెత్తు నిదర్శనం



**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**

గోదావరిఖని కి చెందిన ప్రముఖ న్యాయవాది గోశిక ప్రకాష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి 1989-90 విద్యాసంవత్సరంలో రామగుండం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న మిత్రులు, దశదినకర్మ రోజున గోశిక ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి తమ ఆప్యాయతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా మిత్ర బృందం తరఫున రూ.58,000 (యాభై ఎనిమిది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. తమ మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించామని మిత్రులు తెలిపారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

"మా మిత్రుడు గోశిక ప్రకాష్ మా మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఆయన ఎప్పుడూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవాడు. అలాంటి మిత్రుడు మాకు దూరమవడం తట్టుకోలేని విషాదం" అంటూ కన్నీటి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్మని వేణుమాధవ్, శ్రీనివాస్, సత్యం, పెగడపల్లి శ్రీనివాస్, సదానందం, మల్లికార్జున్, నరసయ్య, తిరుపతితో పాటు మిత్ర బృందం సభ్యులు పాల్గొని గోశిక ప్రకాష్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆర్.జి–1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా బొమ్మల కొలువు

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**

ఆర్.జి-1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ ప్రాంగణంలో "బొమ్మల కొలువు" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి-1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి ఎల్.వి. మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు గారు, సంస్థ డైరెక్టర్లు కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, పద్మ తిరుమల రావు గారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి ముఖ్య అతిథులు భారీ ఊరేగింపుతో కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం గణపతి పూజ చేసి పాలు పొంగించి సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణపతి దేవునికి మంగళహారతులు ఇచ్చి అందరికీ శుభం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...బొమ్మల కొలువులో మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు అద్భుతంగా ప్రతిబింబించాయని ప్రశంసించారు. బొమ్మల కొలువులో ప్రత్యేక ఆకర్షణగా ఏడు వైకుంఠ ద్వారాలు, చేదాబావి, పొలాలు, భోగి పండ్లు పోసే దృశ్యాలు, సమ్మక్క-సారలమ్మ, చిలకల గుట్ట, నవగ్రహ వనాలు, రాశి వనాలు, గరుడ ప్రవేశంతో విష్ణుద్వారాలు, అమ్మోరు, శివుడు, రైసింగ్ తెలంగాణ, శాంతి బౌద్ధ విగ్రహం, ప్రాచీన వస్తువులు ప్రదర్శించారు. పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా కుటీరాలు, మంచెలు, చేదాబావులు ఏర్పాటు చేసి పూర్వపు చరిత్రను నేటి తరానికి తెలియజేసే విధంగా బొమ్మల కొలువును రూపొందించారు. ధనుర్మాసం సందర్భంగా దశావతారాల థీమ్‌తో అలంకరించిన బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ బొమ్మల కొలువు అందరికీ శుభఫలితాలను కలిగిస్తుందని అతిథులు పేర్కొన్నారు.


లేడీస్ క్లబ్ సభ్యులు రూపొందించిన దశావతారాల థీమ్ ఆధారిత ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆర్.జి-1, 2, 3 జియంలు డి. లలిత్ కుమార్, మధుసూదన్, ఆర్.జి రీజియన్ క్వాలిటీ జిఎం సుజోయ్ మజుందర్, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీమణి త్రిప్తి అంబర్ కిషోర్ జా, ఆర్.జి-1, 2, 3 మరియు ఇతర ఏరియాల జియంల సతీమణులు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి శిరీష చంద్రశేఖర్, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు, గనులు మరియు విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న మేడారం ఖ్యాతి

- పది నుంచి ఇరవై నిమిషాల్లోనే సమ్మక్క–సారలమ్మ దర్శనం
- భక్తుల ఇబ్బందులకు చెక్ పెట్టేలా వినూత్న క్యూలైన్ వ్యవస్థ
- రూ.3 కోట్లతో ఆధునిక క్యూలైన్ల నిర్మాణం
- మొత్తం ఐదు వరుసలు... మధ్య వరుస పోలీస్, వాలంటీర్ల సేవల కోసం
- టిటిడి తరహాలో షెడ్లు... ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం
- భక్తుల రాకపోకలపై పూర్తి నియంత్రణ – అవాంతరాలకు తావులేదు
- వీఐపీలకు ప్రత్యేక దర్శనం కోసం మాస్టర్ ప్లాన్
- రూ.251 కోట్లతో మేడారం మహా జాతర అభివృద్ధి పనులు
- ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన
- సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం





**ఏటూరునాగారం,జనవరి 9 , (డీడీ9 వార్త )**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం మహా జాతరకు ఈసారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వన దేవతలు సమ్మక్క -సారలమ్మలను దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు తరలివస్తుండటంతో, వారి సంఖ్యకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో ఆలయ పరిసరాలను అభివృద్ధి చేస్తున్నారు.

**20 నిమిషాల్లోనే దర్శనం**

ఈసారి క్యూలైన్లను పూర్తిగా పునర్నిర్మించి, పది నుంచి ఇరవై నిమిషాల వ్యవధిలోనే దర్శనం జరిగేలా చర్యలు తీసుకున్నారు. గతంలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వినూత్నంగా క్యూలైన్ల వ్యవస్థను రూపొందించారు.

**రూ.3 కోట్లతో క్యూలైన్ల నిర్మాణం**

భక్తుల సౌకర్యార్థం రూ.3 కోట్ల వ్యయంతో కొత్త క్యూలైన్ల నిర్మాణం చేపడుతున్నారు. గతంలో గద్దెల ప్రాంగణానికి కుడి, ఎడమ, వెనుక వైపులా ఉన్న క్యూలైన్లను తొలగించి, ఈసారి మొత్తం ఐదు వరుసలను నిర్మిస్తున్నారు. ఈ వరుసల్లో ప్రవేశించిన భక్తులు సుమారు 750 మీటర్లు నడిచి గద్దెల ప్రాంగణానికి చేరుకుంటారు.

మధ్య వరుస - పోలీసులు, వాలంటీర్ల కోసం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి మధ్య వరుసను పోలీసులు, వాలంటీర్ల సేవల కోసం ప్రత్యేకంగా కేటాయించారు. దీంతో భక్తులకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా భద్రతా ఏర్పాట్లు, సేవలు సులభంగా అందించవచ్చని అధికారులు తెలిపారు. మధ్య వరుసకు ఇరువైపులా ఉన్న రెండు వరుసల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు.

**టిటిడి తరహాలో షెడ్లు – ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం**

క్యూలైన్లపై టిటిడి తరహాలో షెడ్లను నిర్మిస్తున్నారు. లైన్లలో వేచి ఉండే భక్తులు ఎండ, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేలా ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. గతంలో ఒక వరుస నుంచి మరో వరుసలోకి మారే అవకాశం ఉండగా, ఈసారి అలాంటి అవకాశం లేకుండా పూర్తిస్థాయి నియంత్రణతో ఏర్పాట్లు చేస్తున్నారు.

**వీఐపీలకు ప్రత్యేక దర్శనం**

దేశంలోని వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహా జాతరకు హాజరవుతుండటంతో, ఈసారి మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక వీఐపీ క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నారు. గతంలో పైరవీల కారణంగా ఎదురైన సమస్యలను నివారించేలా ఈసారి పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నారు.

**సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న సాయంత్రం మేడారం చేరుకుని, □ రోజు ఉదయం పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల సమీక్షలో వారు ఈ వివరాలను వెల్లడించారు.

**రూ.251 కోట్లతో జాతర ఏర్పాట్లు**

మహా జాతర కోసం మొత్తం రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణం తుది దశకు చేరుకుందని, సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు.

# పురగరి క్షత్రియ పెరుక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక

- యువత భాగస్వామ్యంతో సంఘాభివృద్ధి సాధ్యమే: రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 09(డిడి9 వార్త):**

పాలకుర్తి మండల పరిధిలోని కుక్కల గూడూరు గ్రామంలో పురగరి క్షత్రియ పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెరుక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..., సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను సంఘ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని సూచించారు. విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంఘ అభివృద్ధిలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

**నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు:**

అధ్యక్షులు:
పోతరాజుల రాజేందర్
ఉపాధ్యక్షులు:
నలిమెల సాగర్
పనాస తిరుపతి
ప్రధాన కార్యదర్శి:
బుద్దే సాగర్
కార్యదర్శులు:
కందుల శ్రీనివాస్
చెల్లె శ్రీనివాస్
కోశాధికారి:
ముద్దసాని సత్తయ్య
కార్యవర్గ సభ్యులు:
బుద్దే గంగయ్య
బుద్దే చంద్రయ్య
బడుగు తిరుపతి
కందుల సారయ్య
కానుగంటి సత్తయ్య





ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు

- **మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది**
- **మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి**
- **మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**మధిర,జవనరి09,(డీడీ9 వార్త):**
కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు,మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లిలో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు,కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు,సన్న బియ్యం ,ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

# బాలల బంగారు భవిష్యత్తుకై సురక్షిత గ్రామాలు నిర్మిద్దాం




**బోనకల్,జవనరి05,(డీడీ9 వార్త):**
మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం,సురక్షిత గ్రామాలను నిర్మించడం సాధ్యమేనని భరోసా కేంద్రం ఎస్సై షాహినా పిలుపునిచ్చారు,స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ భరోసా షీ టీంవారి ఆధ్వర్యంలో స్థానిక బోనకల్ లోని ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం ఏర్పాటు చేశారు ,

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంతో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు .

మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారా

పోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సహకారంతో అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

సురక్షిత గ్రామ కార్యక్రమంలో రక్షక్ నోడల్ టీచర్ గ్రామ మిత్ర మరియు కమ్యూనిటీ లీడర్ అనే నాలుగు పాత్రలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని వారి ద్వారా గ్రామంలో ఎవరూ కూడా అక్రమ రవాణాకు బాల్యవివాహాలకు బాలలపై లైంగిక హింసకు బాల కార్మికులుగా మారకుండా ఉండేందుకు నిరంతరం నిఘా వ్యవస్థల పని చేస్తారని తెలిపారు ఎల్.

బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాసనాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వినియోగించాలని హితువు పలికారు,ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు . అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు

అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు

అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు

మండల విద్యాశాఖ అధికారి పుల్లాయ్య మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం ఎక్కడ ఉన్నాము అనేది ఆలోచించుకోవాలని చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని హితవు పలికారు. ప్రేమ ఆకర్షణ వ్యామోహం ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు నిరంతరం తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో మన లక్ష్యాలకు సహకరించే మంచి మిత్రులతో మాత్రమే మాట్లాడాలని ఎవరు ఎన్ని చెప్పినా పట్టించుకోకుండా గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు.

స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం , చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను మంచి స్పర్శ జడు స్పర్శ, సురక్షిత వలస తదితర అంశాలపై వివరంగా తెలియజేశారు

ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , భరోసా కేంద్రం కృష్ణవేణి, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి శోభారాణి, ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# శ్రీ కోమల హైస్కూల్‌లో ప్రజ్ఞ వికాస్ కార్యక్రమం

- **విద్యతో పాటు విలువలే నిజమైన విజ్ఞానం**
- **విద్యార్థుల్లో సామాజిక– నైతిక విలువలే లక్ష్యం -- శ్రీశ్రీశ్రీ దేవనాద రామానుజ జీయర్ స్వామి**
- **విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన**
- **దేవనాద రామానుజ జీయర్ స్వామి**

**భద్రాచలం, జనవరి 9 (డిడి9 వార్త):**
విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక స్పృహ, నైతిక విలువలు, మంచి పౌర లక్షణాలతో ఎదగాలన్నదే ప్రజ్ఞ వికాస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని శ్రీశ్రీ శ్రీ దేవనాద రామానుజ జీయర్ స్వామి పేర్కొన్నారు.

శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి రూపకల్పన చేసిన ప్రజ్ఞ వికాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భద్రాచలంలోని శ్రీ కోమల హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జీయర్ స్వామి విచ్చేసి, పాఠశాల అవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశమిచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజ్ఞ వికాస్ కార్యక్రమాలు అంటే చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చే కార్యక్రమాలని వివరించారు. సామాజిక సమస్యలపై అవగాహన, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సేవాభావం పెంపొందించడం ద్వారా విద్యార్థులు సమాజ నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషిస్తారని అన్నారు.

అకడమిక్ జ్ఞానంతో పాటు భారతీయ విజ్ఞానం, పురాణాలు, ఇతిహాసాలు, రామాయణం, మహాభారతం, భాగవతం వంటి గ్రంథాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ భగవద్గీతను అధ్యయనం చేయాలని హితవు పలికారు.

సమాజంలో ఎలా జీవించాలి, ఎలా మాట్లాడాలి, తోటి వారితో స్నేహంగా ప్రవర్తించాలి, అందరితో కలిసి మెలిసి ఉండాలి, జీవితంలో స్థిరపడేందుకు ఏ విధంగా ముందుకు సాగాలనే అంశాలపై విద్యార్థులకు ఆధ్యాత్మిక బోధనలు అందించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కోమల హైస్కూల్ కరస్పాండెంట్, చైర్మెన్ పలివెల రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.













# 2031కే మణుగూరు బొగ్గు శకం ముగింపు?

- ఓసి-2 నిల్వలు ఖాళీ భవిష్యత్తుపై నీలినీడలు..
- ఓసి-4 వెనుకడుగు విస్తరణకు అడ్డంకులు..
- మల్లెపల్లి ఓసికి ఎన్జీటీ బ్రేక్ గనుల విస్తరణకు గండం..
- పరిహార వివాదాలతో మైనింగ్ కుదేలు..
- అనుభవం లేని పాలన సింగరేణికి ప్రమాద ఘంటికలు..
- కోర్టుల చుట్టూ తిరుగుతున్న రైతులు..
- మణుగూరు మనుగడ కోసం అనుభవజ్ఞుల అవసరం..
- బొగ్గు లేకుంటే భవిష్యత్తు మరో ఇల్లందు ?

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిడి9 వార్త :** బొగ్గు గనుల నిర్వహణ, ప్రజలకు దక్కాల్సిన హక్కులు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు దేశ వ్యాప్తంగా మైనింగ్ రంగానికి దిశానిర్దేశం చేస్తూ వచ్చాయి. బొగ్గు గనుల చట్టాల ప్రకారం గనుల విస్తరణలో ప్రభావిత కుటుంబాలకు భూమికి తగిన పరిహారం, పునరావాసం, ఉద్యోగ అవకాశాలు, విద్యా, వైద్య సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అలాగే స్థానిక ప్రజలకు ఉపాధి కల్పన, మౌలిక వసతుల అభివృద్ధి కూడా తప్పనిసరి నిబంధనలుగా అమలులో ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించే విధానం అమలులో ఉండేది. స్థానిక ప్రజలకు ఉపాధి, భూసేకరణలో స్పష్టమైన ప్యాకేజీలు, ఉద్యోగ హామీ వంటి అంశాలకు అప్పట్లో కొంత ప్రాధాన్యం ఉండేదని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. అయితే బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు గనుల విధానాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ రంగానికి ఎక్కువ అవకాశాలు కల్పించడం, గనుల వేలాలు, కొత్త విధానాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల పాత్రను క్రమంగా తగ్గించడం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మార్పుల కారణంగా తెలంగాణ లోని కొన్ని బొగ్గు గనులను జెన్కో సంస్థకు అప్పగించే ప్రక్రియ మొదలైందని కార్మిక సంఘాలు అంటున్నాయి. దీని వల్ల సింగరేణి భవిష్యత్తు, కార్మికుల ఉద్యోగ భద్రత, స్థానికులకు దక్కాల్సిన హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నడిపిస్తున్న ఈ విధానాలను కార్మిక సంఘాలు "సింగరేణిని బలహీనపరచే కుట్ర"గా అభివర్ణిస్తున్నాయి. ప్రైవేటీకరణ ముసుగులో ప్రజలకు దక్కాల్సిన వాటాలు దూరమవుతున్నాయని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బొగ్గు గనుల చట్టాలను ప్రజా హితం కోణంలో పునఃసమీక్షించి, సింగరేణి సంస్థను కాపాడే విధంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాలు ప్రకటించాలని కార్మికులు కోరుతున్నారు.

### జెన్కో వర్సెస్ సింగరేణి..

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి ప్రాధాన్యత ఇస్తూ మైనింగ్ విధానాలు కొనసాగేవి. కానీ కేంద్ర ప్రభుత్వ తాజా విధానాల వల్ల సింగరేణి భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొందని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ రంగానికి అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలు సింగరేణి మనుగడను దెబ్బ తీస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మణుగూరు ఓపెన్ కాస్ట్-2 బ్లాక్‌ను దక్కించుకోవడానికి సింగరేణి, జెన్కో సంస్థల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ఒకవేళ ఈ బ్లాక్ జెన్కోకు కేటాయిస్తే మణుగూరు ప్రాంతంలో సింగరేణి కార్యకలాపాలు క్రమంగా క్షీణించి సంస్థ ఈ ప్రాంతాల్లో మనుగడ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. దీనివల్ల వేలాది కార్మికుల ఉద్యోగ భద్రతతో పాటు స్థానిక ప్రజలకు దక్కాల్సిన ఉపాధి అవకాశాలు కూడా ప్రమాదంలో పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి బలహీనపడితే మణుగూరు ఆర్థిక వ్యవస్థ మొత్తం ప్రభావితమవుతుందని పేర్కొంటూ, మణుగూరు ఓసి-2 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

### బొగ్గు భవిష్యత్తుపై తీవ్ర అనిచ్చితి..

మణుగూరు బొగ్గు భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం మణుగూరు ఏరియాలో ఎక్కువ శాతం బొగ్గు ఉత్పత్తిని అందిస్తున్న ఓపెన్ కాస్ట్-2 గనిలోని నిల్వలు 2031 నాటికి పూర్తిగా ముగియనున్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు. ఇదే సమయంలో ఓపెన్ కాస్ట్-4 కూడా ఉత్పత్తిలో వెనుకబడిపోవడం, మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ విస్తరణకు అడ్డంకులు ఏర్పడటం మణుగూరు మైనింగ్ రంగానికి పెద్ద దెబ్బగా మారుతోంది. ఈ పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో మణుగూరు బొగ్గు నిల్వల శకం ముగిసే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో సింగరేణి సంస్థలో పనిచేసిన అనుభవం కలిగిన అధికారులు రైతులను, గ్రామ ప్రజలను నమ్మించి సరైన పరిహారాలు అందజేస్తూ, గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని గనుల విస్తరణలో కీలక పాత్ర పోషించారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో గ్రామాల సమస్యలను పరిష్కరిస్తూ సింగరేణి గనుల విస్తరణను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రస్తుతం మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ విషయంలో కొందరు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తే, మరి కొందరు సరైన పరిహారాలు అందడం లేదని కోర్టులను ఆశ్రయించడంతో వివాదాలు పెరిగిపోయాయి. దీనివల్ల అధికారుల వైఫల్య లోపం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. మణుగూరు మనుగడ ముందుకు సాగాలంటే, బొగ్గు నిల్వలు అంతరించిపోకుండా ఉండాలంటే అనుభవం కలిగిన అధికారులను మణుగూరు ప్రాంతానికి కేటాయించి, ప్రజలతో సమన్వయం పెంచి, పరిహార, పునరావాస అంశాలను పారదర్శకంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాల నాయకులు సూచిస్తున్నారు. అదే జరిగితేనే మణుగూరు మైనింగ్ భవిష్యత్తు నిలబడుతుందని వారు స్పష్టం చేస్తున్నారు.

